పార్కుల అభివృద్ధికి కృషి

బోడుప్పల్‌: దశలవారీగా పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు బోడుప్పల్‌ మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ అన్నారు. ఇందిరానగర్‌లో ఇందిరాగాంధీ విగ్రహం, పార్కు మరమ్మతుల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్‌లకు ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. నగర ప్రజల ఆనందం, ఆహ్లాదం కోసం పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

రామంతాపూర్‌: గాంధీనగర్‌లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్‌ పార్టీ డివిజన్‌ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్‌ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్‌ సర్కిల్‌లోని అన్ని డివిజన్‌లో కాంగ్రెస్‌ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి చొరవతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్‌ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగిలి లింగం రమేష్‌, శ్రీనివాస్‌గౌడ్‌, నరసింహ, యూసుఫ్‌ బాయ్‌, ఫయాజ్‌ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ సంఘ సంక్షేమానికి కృషి చేస్తా

మల్లాపూర్‌: అంబేడ్కర్‌ యువజన సంఘం, సభ్యుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని మల్లాపూర్‌ అంబేడ్కర్‌ సంఘం అధ్యక్షులు కర్రె శంకర్‌ అన్నారు. వైకుంఠ ఏకదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం అంబేడ్కర్‌ భవన్‌లో అధ్యక్ష బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కర్రె శంకర్‌ మాట్లాడుతూ సంఘం సభ్యులందరి ఐక్యతతో ముందుకు సాగుతానని తెలిపారు.

బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన పెంచాలి

కుషాయిగూడ: బాలల హక్కులు, సంరక్షణ చట్టాలపై ప్రజల్లో చైతన్యం నింపాలని మేడ్చల్‌ –మల్కాజిగిరి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ వి. బాలభాస్కర్‌ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థలు శుక్రవారం జిల్లా కోర్టులో నల్సా చైల్డ్‌ ఫ్రెండ్లీ, లీగల్‌ సర్వీస్‌ ఫర్‌ చిల్డ్రన్స్‌ స్కీమ్‌పై ఎల్‌ఎస్‌యూసీ సభ్యులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సభ్యులు శిక్షణ తరగతులను సదినియోగం చేసుకొని ప్రజల బాలల చట్టాలపై అవగాహన పెంచాలన్నారు. అనంతరం పవర్‌పాయింట్‌ ప్రదర్శనతో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి. కిరణ్‌కుమార్‌, వెల్ఫేర్‌ కమిటీ సభ్యులు అర్చనరావు, రాజారెడ్డి, రాంమోహన్‌ పాల్గొన్నారు.

రూ. 35కోట్ల కేటాయింపులకు ఏకగ్రీవ తీర్మానం

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్‌ సమావేశంలో మేయర్‌ అమర్‌సింగ్‌ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ మేయర్‌ కుర్ర శివకుమార్‌గౌడ్‌, కార్పొరేటర్లు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లో జరిగే వివిధ అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించి రూ.35కోట్ల నిధులను కేటాయించినట్లు సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు వెల్లడించారు. అనంతరం మేయర్‌ మాట్లాడుతూ మున్సిపల్‌ కార్పొరేషన్‌ అభివృద్ధి చేసేందుకు 32 అశంశాలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్‌ త్రిలేశ్వర్‌ రావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కుషాయిగూడ: క్రీడలతో మానసికోల్లాసంతో పాటుగా స్నేహభావం పెరుగుతుందని హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్‌ అన్నారు. శుక్రవారం ఆయన అంతర్‌జిల్లా క్రికెట్‌ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఔత్సాహిక క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం అందడం లేదని, అలాంటి వారికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతోనే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహిక క్రీడాకారులకు తగిన గుర్తింపు లభించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలన్నారు.

కాంగ్రెస్‌ ప్రభుత్వంలో అందరికీ సముచిత స్థానం

మల్లాపూర్‌: కాంగ్రెస్‌ ప్రభుత్వంలో అందరికీ సముచిత స్థానం లభిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ సచివాలయ ఉద్యోగుల ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు మాజీ సైనికుడు గిరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌లతోపాటు ఎన్నికల్లో ఎన్నికైన వారు శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్‌ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి సత్కరించి అభినందించారు. సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సైనికులకు పట్టించుకోలేదని, నేడు సచివాలయంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మాజీ సైనికుడు గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు.


పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతిస్వామి అనుగ్రహభాష్యం


ప్రత్యేక అలంకారంలో శ్రీనివాసుడు

బృందావన్‌ గార్డెన్స్‌లో సామూహికంగా విష్ణు సహస్రనామపారాయణం



మంగపురం కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ప్రభుదాస్‌


కుషాయిగూడలో...


స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌


నాచారంలో....

ఓం నమో నారాయణాయ..

- వైభవోపేతంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు
- ఉదయం నుంచి ఆలయాలకు భక్తుల తాకిడి

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్‌, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో శుక్రవారం వైష్ణవ దేవాలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి ఆలయాల్లో బారులు తీరారు. అనంతరం స్వామివారి దర్శనంతో తన్మయత్వం పొందారు. ఈ సందర్భంగా పలు ఆలయాల అర్చకులు వైకుంఠ ఏకాదశి విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు, పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.

– ఉప్పల్‌/మల్కాజిగిరి


కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం


రామంతాపూర్‌లో స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారి తదితరులు


స్వామి వారిని దర్శించుకుంటున్న కార్పొరేటర్‌ బండారు శ్రీవాణి


శ్రీ కనక దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


వీరేశం, ఈవో. కుషాయిగూడ వేంకటేశ్వరస్వామి ఆలయం


కుషాయిగూడలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిస్తున్న వేంకటేశ్వరస్వామి.


సత్యదేవుని ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి బారులుతీరిన భక్తులు


సత్యదేవుని ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారాలు


ఆనంద్‌బాగ్‌లో మాజీ ఎమ్మెల్యే రాంచందర్‌రావు


తిరుమలలో కుటుంబసమేతంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజల్లో ఎంపీ ఈటల రాజేందర్‌


న్యూ మిర్జాలగూడలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజల్లో కార్పొరేటర్‌ సునీతరాముయాదవ్‌


శ్రీదేవి గోదా దేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


స్వామివారిని దర్శించుకుంటున్న ఉప్పల్‌ కాంగ్రెస్‌ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి

ఘనంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు


జయగిరి లక్ష్మీనర్సింహస్వామినగర్‌ చౌరస్తాలో..


వెంకటాపురం పూజలు చేస్తున్న సంజీవ్‌కుమార్‌


సుభాష్‌నగర్‌లో అన్నదాన్న చేస్తున్న కృష్ణగౌడ్‌

అల్వాల్‌: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు శుక్రవారం వెంకటాపురంలో కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు టీఎస్‌. సంజీవ్‌కుమార్‌ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకం, అర్చన, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గౌతంనగర్‌: గౌతంనగర్‌ డివిజన్‌ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లో శుక్రవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్‌ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌ హాజరై కేక్‌ కట్‌ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్‌లో...

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలలో భాగంగా సుభాష్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో నిమ్మ అశోక్‌రెడ్డి, కృష్ణగౌడ్‌ ఆధ్వర్యంలో కేక్‌ కట్‌ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు, శేఖర్‌, సంజీతరావు, శివకుమార్‌, పద్మ, జ్యోతి పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్‌: రాజకీయాలకు తావులేకుండా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డివిజన్‌ పరిధిలోని శ్రీనగర్‌ కాలనీలో పంచాయతీ రాజ్‌ నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను శుక్రవారం లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో రాజకీయాలు చేయకూడదని ఆయన సూచించారు. అనంతరం కార్పొరేటర్‌ మాట్లాడుతూ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పెండింగ్‌లోని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్‌ కాలనీ అధ్యక్షుడు దండు సంతోష్‌, ఉపాధ్యక్షుడు పాశం బాల్‌రాజ్‌, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌యాదవ్‌, జంగయ్య, శ్రీనివాస్‌, రామ్‌ బ్రహ్మం, బీజేపీ, బీఆర్‌ఎస్‌ నేతలు బండారు వెంకటరావు, గంధం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

నేటి నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కావడంతో రెండురోజులు ముందుగానే ఆయా పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరిదాసుల వేషాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అదేవిధంగా బోగి మంటలు, సంక్రాంతి సంబరాలతో సందడి చేశారు. అనంతరం గాలి పటాలు ఎగురవేసి ఎంతో ఆనందంగా గడిపారు. సంస్కృతి సంప్రదాయాలను చిన్ననాటి నుంచి నేర్పించాల్సిన బాధ్యత ఉందని పాఠశాలల అధ్యాపకులు తెలిపారు.

– ఉప్పల్‌:


హరిదాసుల వేషధారణలో విద్యార్థులు


ఉప్పల్‌ రాక్‌హుడ్‌ స్కూల్‌లో...


ఉప్పల్‌ జబుల్లి ప్రైమరీ హైస్కూల్‌లో...

వృద్ధురాలి అదృశ్యం


శాంతిదేవి

అల్వాల్‌: వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన అల్వాల్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్‌ సింహాద్రినగర్‌లో నివసించే శాంతి దేవి (67) మతిస్థిమితం సరిగా లేదు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మేయర్‌కు వినతి

బోడుప్పల్‌: వాసవీనగర్‌ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ అధ్యక్షులు మోహన్‌బాబు, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్‌ శుక్రవారం మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌, కమిషనర్‌ రామలింగంకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కాలనీలోని ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారని, చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయాలని, మ్యాన్‌హోల్స్‌ మూతలు పాడైపోయాయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ ఉపాధ్యక్షులు కిశోర్‌కుమార్‌, కాలనీ ప్రతినిధులు సహోదర్‌రెడ్డి, సందీప్‌ శర్మ పాల్గొన్నారు.